TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 59 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.22.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## హెచ్1బి వీసాదారుల ఆందోళనలపై ప్రధాని ప్రసంగంలో సమాధానమిస్తారా

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ప్రధాని మోడీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆదివారం సాయంత్రం ప్రధాని జాతినుద్దేశించే చేసే ప్రసంగంలో ట్రంప్ పదేపదే వెల్లడిస్తున్న 'భారత్-పాకిస్తాన్ యుద్ధ విరమణ' వాదనను, లక్షలాది మంది భారతీయ హెచ్1బి-వీసాదారుల ఆందోళనలపై సమాధానమిస్తారా లేదా కొత్త జిఎస్టి రేట్లపై ఇప్పటికే తెలిసిన విషయాలను పునరావృతం చేస్తారా అని నిలదీసింది. ప్రధాని దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించడానికి సిద్ధమవుతున్న సమయంలో.. వాషింగ్టన్ డిసిలోని ఆయన స్నేహితుడు.. అమెరికాతో పెరిగిన వాణిజ్యాన్ని ఉపయోగించి ఆపరేషన్ సింధూర్‌ను ఆపివేసినట్లు 42వ సారి ప్రకటించారని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ పేర్కొన్నారు. ఈ వాదనలను ట్రంప్ అమెరికాలోనే కాకుండా, సౌదీ అరేబియా, ఖతార్ మరియు యుకెలో కూడా చేశారని అన్నారు. "ప్రధాని ఈ వాదనలను పరిష్కరిస్తారా? పెరుగుతున్న చిక్కుముడులైన ఇండో -అమెరికా సంబందాల గురించి మాట్లాడతారా? లక్షలాది మంది భారతీయ హెచ్1బి వీసాదారుల ఆందోళనలను పరిష్కరిస్తారా? తన స్నేహితుడి టారిఫ్‌ల కారణంగా జీవనోపాధిని కోల్పోయే కోట్లాది మంది రైతులు, కార్మికులకు ఆయన కొన్ని హామీలు ఇస్తారా? రేపటి నుండి అమల్లోకి రానున్న కొత్త జిఎస్టి రేట్లపై మనకందరికీ తెలిసిన వాటిని పునరావృతం చేస్తారా ? " అని



ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఆదివారం సాయంత్రం 5.00గంటలకు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఏ అంశంపై ప్రసంగిస్తారన్న దానిపై ఎటువంటి సూచన ఇవ్వలేదు.

## నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద.. 26 గేట్లు ఎత్తివేత




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు నిండు కుండలా మారింది. ఈ క్రమంలో సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు. దీంతో కృష్ణమ్మ ఆంధ్రా వైపు పరుగులు పెడుతుతోంది. సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2,58,272 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటి నిల్వ 305.74 టీఎంసీలుగా ఉంది.

## రాష్ట్రాన్ని నాశనం చేసిందే బీఆర్ఎస్

వేలేరు :అమృత్ తెలంగాణ: తెలంగాణా రాష్ట్రాన్ని నాశనం చేసింది బీఆర్ఎస్సేనని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు సుద్ద పూసలా నీతులు మాట్లాడుతున్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్థాయిని మరిచి సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని తెలిపారు. 21నెలల్లోనే రూ.1026 కోట్ల నిధులు తీసుకొచ్చానంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మాత్రమే సాధ్యమైందని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించు కోకుండా ఈ రోజు పాదయాత్రలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏ కాలువ ఎటు పోతుందో కూడా తెలియని వ్యక్తి కాలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రోడ్డు వెంట ఏనుగు వెళ్తుంటే కుక్కలు మొరుగుతాయని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఎవరెంత రెచ్చగొట్టినా రెచ్చిపోనని, వాళ్ల స్థాయికి నేను దిగ జారనని అన్నారు. తనను రాజీనామా చేయాలనే హక్కు బీఆర్ఎస్‌కు లేదని, ఆనాడు ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన 36మంది ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు.అయినా తానెందుకు రాజీనామా చేయాలి? రాజీనామా చేయడం వల్ల దేనికి ఉపయోగమని ప్రశ్నించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పేద




ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, వారికి సన్న బియ్యంతో కడుపు నిండుతోందని చెప్పారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గండి రామారం లిఫ్ట్ 1 పనులను 31డిసెంబర్ 2025 నాటికీ పూర్తి చేసి వేలేరు, చిల్పూర్ మండలాలకు రెండో పంటకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కొమీ ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, ఏవో, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు: మంత్రి శ్రీధర్ బాబు

మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా, సాంప్రదాయ, సౌందర్యానికి ప్రతి రూపంగా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ సందర్భంగా మంథని, భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తెలంగాణ అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్దలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపమని పేర్కొన్నారు. బతుకమ్మ




పూలతో ప్రకృతిని ఆరాధించడం, గౌరమ్మను సత్కరించడం, సోదరీమణులు కలసి పాడుతూ, ఆడుతూ జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయన్నారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ప్రత్యేకమైన ఔషధ గుణాలు ఉంటాయని, తిరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మని కొనియాడారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటిని సంతోషాలతో నింపాలని, మన తెలంగాణ తల్లికి మరింత కీర్తి చేకూర్చాలని ఆకాంక్షించారు.

## మహిళలు, ఆడపిల్లలకు రక్షణ కరువు


నల్లగొండ :అమృత్ తెలంగాణ: నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, ఐద్వా, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. లెక్చరర్లు, విద్యార్థినులు ఆటపాటలతో సంతోషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, ఐద్వా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.. ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా మహిళలు, ఆడపిల్లలకు రక్షణ కరువైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆడ బిడ్డలు జరుపుకునే పండుగ బతుకమ్మ అని చెప్పారు. అందరూ కలిసి స్నేహభావంతో పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతూ జరుపుకునే పండుగ బతుకమ్మ అన్నారు. సమాజంలో నేటికీ మహిళలను రెండో తరగతి పౌరురాలుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బేటి బచావో బేటి పడావో అని చెబుతున్న దేశంలో స్త్రీ నిష్పత్తి తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, వైద్యంపై కృషి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిగల్ సెల్ కన్వీనర్ మేకల వరుణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్, ఐద్వా జిల్లా అధ్యక్షులు




వరలక్ష్మీ, అనురాధ, తుమ్మల పద్మ, అరుణ, గోవర్ధన, ఉమ నాగమణి, సుల్తాన్, జంజరాల ఉమ, మారుపాక కిరణ్, సైఫ్, నవదీప్, రియాజ్, సాయి, కళాశాల లెక్చరర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో ఉద్రిక్తత.. రాళ్లు రువ్విన జనం

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ శివారు గాజుల రామారంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. హబీబ్ బస్తీ, బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తీ, సాయిబాబా బస్తీలో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఈ క్రమంలో హైడ్రా కూల్చివేతలను వ్యతిరేకిస్తూ స్థానికులకు ఆందోళనకు దిగారు. హబీబ్ బస్తీలో మరింత రెచ్చిపోయిన స్థానికులు కూల్చివేతలు జరుపుతున్న అధికారులు, జేసీబీలపై రాళ్లతో దాడి చేశారు. స్థానికుల రాళ్ల దాడిలో హైడ్రా జేసీబీ అద్దాలు ధ్వంసం అయ్యాయి. కొందరు పోలీసులు స్వల్పంగా గాయపడ్డారు. రాళ్ల దాడి చేసిన వారిలో కొందరిని




పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దీంతో పోలీసులు, అధికారులతో స్థానికులు ఆందోళనకు దిగారు. ఈ పరిణామంతో గాజులరామారంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మరోవైపు స్థానికులు తమ ఇండ్లు కూలగొట్టదని అధికారులను వేడుకుంటున్నారు. ఇవాళ బతుకమ్మ పండగ కాదు మా శవాల పండగ అని.. పండగరోజు పండగ లేకుండా చేసారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## దారుణం..స్కూల్ టీచర్ పై సామూహిక లైంగికదాడి.. హత్య

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఉత్తరప్రదేశ్ బారబంకిలో దారుణం చోటు చేసుకుంది. ప్రయివేటు స్కూల్ టీచర్‌పై సామూహిక లైంగికదాడి చేశారు. అనంతరం ఆమెను క్రూరంగా హతమార్చారు దుండగులు. స్కూల్ నుంచి ఇంటికి వస్తున్న 45ఏళ్ల ఉపాధ్యాయురాలిని ఆమెకు తెలిసిన రాజువర్మ అనే వ్యక్తి లిఫ్ట్ ఇస్తానని బైక్ ఎక్కించుకున్నాడు. మసౌలీ సమీపంలో ఉన్న కాలువ దగ్గరికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత అతని స్నేహితుడు భూపేంద్రకు కాల్ చేశాడు. ఆమె మాటలు బయటకు రాకుండా గొంతులో గుడ్డలు నొక్కిన ఇద్దరు.. లైంగికదాడి చేశారు. అనంతరం ఆమె చున్నీతో గొంతు బిగించి హత్య చేశారు. అనంతరం శవాన్ని కాలువలో పడేశారు. కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు ఫైల్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. దీంతో



ఆమె మృతదేహం కాలువలో లభ్యమైంది. నిందితులు రాజు వర్మ, భూపేంద్రను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారణలో నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. లైంగికదాడి, హత్య కేసు నమోదు చేసిన పోలీసులు.. లైంగికదాడి జరిగిందని, గొంతు బిగించి చంపినట్లు పోస్టుమార్టం రిపోర్ట్‌లో కన్ఫర్మ్ అయిందని చెప్పారు.

## చింతమడకలో కవితకు ఘన స్వాగతం

సిద్ధిపేట :అమృత్ తెలంగాణ: బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడానికి చింతమడకకు వచ్చిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన మహిళలు కవిత రాగానే మంగళహారతులు ఇచ్చి, పసుపు కుంకుమలతో స్వాగతం పలికారు. అంతకుముందు సిద్దిపేట పట్టణంలో జాగృతి శ్రేణులు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి, టపాసులు కాల్చి స్వాగతం పలికారు. కవిత రాకతో గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా కనబడింది.



# జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక సన్నాహాలు ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు జరిగే ఉత్సవాలకు అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజలు ఉత్సవాలను సుఖశాంతుల మధ్య జరుపుకునేలా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, రవాణా సౌకర్యాలు కల్పించనున్నారు. సద్దుల బతుకమ్మ నాడు (సెప్టెంబర్ 30) నిమజ్జన ఘాట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. బాసర నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల విజయవంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం మాదిరిగానే బతుకమ్మ నిమజ్జనం కూడా సజావుగా జరగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. బైంసా మున్సిపాలిటీకి సంబంధించిన పాత సమస్యలపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఖండిస్తూ, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# జిల్లాలో వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వచ్చే మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వచ్చే మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లే పరిస్థితుల్లో వాటిని దాటే ప్రయత్నం చేయరాదని కలెక్టర్ సూచించారు. తక్కువ ఎత్తులోని ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్థానిక తహసీల్దార్, ఎంఆర్ఓ, ఎంపీడీఓలకు సమాచారం ఇవ్వాలని, జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132 ద్వారా కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని అప్రమత్తంగా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# తిరుమల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న తిరుమల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ **తిరుమల** చారిటబుల్ ట్రస్టలివారి ఆధ్వర్యంలో అన్నదాన వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలొ రైల్వే స్టేషన్లో లొ వర్షం లో కుడా మహా అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లిట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు, సామల రవి మణి, బండ సునీల్ కుమార్, కుర్ర నరేష్ ,అనుముల ఉదయ్ కిరణ్,అయతీ సుమంత్, బండ మల్లికార్జున్, తదితరులు పాల్గొనడం జరిగింది..

# దుర్గామాత ఉత్సవాలకు గ్రామాలు సిద్ధం..

పెద్దవూర : అమృత్ తెలంగాణ: దుర్గామాత ఉత్సవాలకు మండలం లోని అనేక గ్రామాలు, సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నేటినుంచి సమీపిస్తున్నందున, దేవాలయాలు, మండపాలు అలంకరించబడుతున్నాయి. దేవతా విగ్రహాల రూపకల్పనలో కళాకారులు నిమగ్నమై ఉన్నారు, అలాగే మతపరమైన వేడుకల కోసం వివిధ ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రామాల్లో దుర్గామాత కోసం ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి, వాటిని రంగులద్దడం, విద్యుద్దీపాలతో అలంకరించడం వంటి పనులు జరుగుతున్నాయి. గ్రామ దేవతలను గౌరవించే ఉత్సవాలలో భాగంగా కొన్ని గ్రామాల్లో బోనాలు, ఎండ్ల బండ్ల ఊరేగింపు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. నేటి నుంచీ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోనుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.దీంట్లో భాగంగా మండలంలోని నాయినవాని కుంట,పర్వేదుల,ఉట్లపల్లి,పులిచర్ల గ్రామాల్లోలో ఆదివారం మండపాలను ముస్తాబు చేశారు.యువత మాలధారణ చేసి నియమనిష్టలతో అమ్మవారిని కొలిచి ప్రత్యేక పూజలు చెయనున్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్స వాల కోసం దుర్గామాత మండపాలను నిర్వహకులు ముస్తాబు అందంగా ముస్తాబు చేశారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రం లోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌక్ లో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. మరియు ఈ కార్యక్రమంలో డి సి సి బి చైర్మన్ అడ్డి బోజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో (సెప్టెంబర్ 22, సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో (సెప్టెంబర్ 22, సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం, వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక ప్రజావాణి మళ్లీ నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర సమస్యలపై సంబంధిత శాఖాధికారులను నేరుగా సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, వర్షాలు కొనసాగుతున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్..



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ మండలంలోని కంటేగాం గ్రామానికి చెందిన నందుకేశవ్ గ సీఎం సహాయనిధి కింద మంజూరైన 48,000/- రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు వారి వెంట మండల నాయకులు తదితరు ఉన్నారు

# మాఫియా రెచ్చిపోతోంది - వ్యవస్థ కూలిపోతుందా?




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్‌లో జరిగిన భూ కుంభకోణం కేవలం ఒక మోసం మాత్రమే కాదు, తెలంగాణ భూ వ్యవహారాల వ్యవస్థలో ఉన్న లోపాలను, మాఫియా కార్యకలాపాలను ఎత్తి చూపిన ఒక తీవ్రమైన ఉదాహరణ. కోట్ల రూపాయల విలువైన ప్లాట్లు.. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ఈ స్కాం బయటపడింది. కొత్త చట్టాలు, ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్నప్పటికీ మోసం నిరంతరాయంగా సాగుతూనే ఉంది. నకిలీ పత్రాల సృష్టి, ఆక్రమణ, ప్రీ-ప్లాన్డ్ నేరలు.. ప్రభుత్వం భూమి లావాదేవీల పారదర్శకత కోసం పోర్టల్, ఇ-స్టాంపింగ్, బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్, బీ.ఎన్.ఎస్. చట్టం 2023, ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్, ప్రివెన్షన్ ఉత్తర్వులు వంటి కఠిన చట్టాలను కూడా పూర్తి వివరాలు త్వరలో..

# ఉద్యమాల ఊపిరి... నిస్వార్థ సేవకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ - ఆడే గజేందర్

## బోథ్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



కొండ లక్ష్మణ్ బాపూజీ కి పూలమాలవిస్తున్న ఆడే గజేందర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : బోథ్ పట్టణ కేంద్రంలో బోథ్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన నిస్వార్థ సేవకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం బోథ్ లో ఆయన వర్ధంతి నిర్వహించారు ఆయన విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. నిబద్ధత, నిజాయితీ కలిగిన ఇలాంటి నాయకులు ఉండడం చాలా అరుదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మెరుగు భోజన్న, మాజీ అధ్యక్షుడు బిట్లింగ్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మాసం అనిల్, చందు, పోశెట్టి, దయాకర్, సురేందర్, దాసు, కిరణ్, జక్కుల వెంకటేష్, శేఖర్ నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉమేష్,మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్,షేక్ రజియా బేగం నాసర్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ అబ్రర్, ఆత్మ డైరెక్టర్ గడ్డల నారాయణ, అబుద్, రహిమొద్దీన్ నాయకులు మహమూద్, బారె నాగేందర్ ,బొజ్జా సాయన్న, అచ్యుత రెడ్డి, రహిమొద్దీన్ గడ్డం సురేందర్, యండి సద్దాం, అబ్దుల్ హసీబ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : వేమము కళలో కూడా ఇళ్ళు కట్టుకుంటామని అనుకోలేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా కళను సహకారం చేశారు రేవంతన్నకు ధన్యవాదాలు – ఇందిరమ్మ లబ్ధిదారులు ఇటీవల గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసి బోథ్ నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోర – ఆడే గజేందర్

బోథ్ లో ఎవరు ముందు గృహ ప్రవేశం చేస్తే వారి ఇంటికి బట్టలు, మేకను తీసుకొని వస్తా – ఆడే గజేందర్

బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బోథ్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆడే గజేందర్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ మేము కళలో కూడా ఇళ్ళు కట్టుకుంటామని అనుకోలేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డమా కళను సహకారం చేసిన రేవంతన్నకు ధన్యవాదాలు తెలిపారు పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్టు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ సంబరాలు జరుగుతున్నాయి అని, ఇటీవల గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసి బోథ్ నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు - ఇచ్చోడా సీఐ బండారి రాజు

**ఇచ్చోడ మండలం ముక్రా - బి లో జరిగిన ఘటనపై అనుమానాస్పద మృతి కేసు నమోదు. సోషల్ మీడియా నందు దుష్ప్రచారం చేసిన వారిపై ప్రత్యేక బృందం ద్వారా నిఘా బావిలో ఈతకు వెళ్లి మరణించిన వ్యక్తి.**



ఇచ్చోడ సీఐ బండారి రాజు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : శనివారం ఇచ్చోడ మండలం ముక్రా బి గ్రామం నందు 8 మంది యువకులు ఈతకు వెళ్లగా అందులో ఒక వ్యక్తి మరణించడం జరిగింది ఈ సంఘటన నందు ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలియజేశారు. ఈ సంఘటనపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా నందు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన వాట్సాప్ నందు షేర్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వాట్సప్ అడ్మిన్లు విషయాన్ని గమనిస్తూ ఉండాలని ఎలాంటి విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారి సందేశాలను వెంటనే తొలగించాలని సూచించారు.

# ఉత్తమ ఉపాధ్యాయు అంబారావు సన్మానించి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అంబారావు ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ మండలం న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని తమ నివాసంలో ఇటీవలే అదిలాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయూల జాబితాలో ఎన్నికై ఎన్నికైన జాదవ్ అంబారావు AHS కుంటాల తమ నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..!!

# తెలంగాణ సమాజానికి దిక్సూచి కొండ లక్ష్మణ్ బాపూజీ..

## రాష్ట్రం సిద్ధించినా ఆయన ఆశయాలు ఇంకా నెరవేరలే...!

## వర్ధంతి కార్యక్రమంలో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్..



కొండా లక్ష్మణ్ బాపూజీకి పూలమాల వేస్తున్న ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ మరియు పద్మశాలి సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్: తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా కొండ లక్ష్మణ్ బాపూజీ తన జీవిత చరమాంకం వరకు ఉద్యమాలతో ఊపిరి పోసి రాష్ట్రం సిద్ధించే వరకు పోరాడి అమరుడైన మహా నాయకుడని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌక్ లో పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. పేద బడుగు వర్గాల కోసం తెలంగాణ విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. తన ఆస్తులను తెలంగాణ సమాజానికి అంకితం చేశారని అన్నారు. బీసీ వర్గాల నుండి ఎదిగిన గొప్ప నేత కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు నేటి సమాజానికి స్ఫూర్తి ఇస్తాయన్నారు. రాష్ట్రం సిద్ధించినప్పటికీ ఇంకా ఆయన ఆశయాలు ఆకాంక్షలు నెరవేరలేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం నిర్వహించే భవనాలకు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాను.

మరింత నందనవనంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, బిజెపి నాయకులు కామన్ విట్టల్, కాసర్ల శ్రీనివాస్, రాకేష్ పద్మవర్, బాసదత్తు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేత రమేష్, బీసీ సంఘం అధ్యక్షులు చిక్కాల దత్తు, పద్మశాలి సంగం జిల్లా నాయకులు సత్యనారాయణ, ఆశమ్మ, జిట్ట రమేష్, బొమ్మ కంటి రమేష్ ఆకుల ప్రవీణ్., ఉష న్న, దాసరి రమేష్ , సామల ప్రశాంత్, చిలుక విలాస్, మోర ఆశన్న, బూర్ల శంకరయ్య, మహిళా అధ్యక్షురాలు నవత, రమాదేవి, మాజీ కౌన్సిలర్ ధోని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి

## చిన్నారులు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ - మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలపై అవగాహన

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల





సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఆదేశాల ప్రకారం, నిన్న నిర్మల్ డివిజన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేసిన చిన్నారులను గుర్తించి, వారు నడుపుతున్న వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రహదారులపై అప్రమత్తత లేకుండా చిన్న వయసులో వాహనాలు నడపడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఆధ్వర్యంలో, నిన్న వాహనాలు నడుపుతూ పట్టుబడిన చిన్నారులను మరియు వారి తల్లిదండ్రులకు పట్టణం లోని టౌన్ పోలీసు స్టేషన్ లో కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, కుటుంబాలపై పడే భారం, అలాగే చట్టపరమైన పరిణామాల గురించి విపులంగా వివరించారు. కౌన్సెలింగ్ సందర్భంగా, "తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండి తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. చిన్నారులు వాహనాలు నడపడం వల్ల కేవలం వారికి మాత్రమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు తలెత్తుతుంది" అని పోలీసులు స్పష్టంగా హెచ్చరించారు. అలాగే, మైనర్ డ్రైవింగ్ మళ్లీ రెండవసారి నడిపితే, సంబంధిత పిల్లల తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేయబడతాయని స్పష్టం చేశారు. పోలీసులు కేవలం శిక్షాత్మక చర్యలకే కాకుండా, తల్లిదండ్రులలో అవగాహన పెంచి, చిన్నారులను రక్షించే దిశగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 21: మెట్ పల్లి పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు తెలంగాణ పోరాట వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పురస్కరించుకొని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తావద్ద ఉన్న ఆయన విగ్రహానికి పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం అధ్యక్షతన పూలమాలవేసి ఘనంగా వర్ధంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ 24 వార్డుల కుల సంఘాల అధ్యక్ష కార్యవర్గం పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి తంగేడు పూల బతుకమ్మతో స్వాగతం



స్వాగతం పలుకుతున్న వీరాపూర్ మహిళలు

రాయికల్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 21 మండలంలోని వీరాపూర్ గ్రామ ప్రజలు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డినీ తంగేడు పూల బతుకమ్మతో స్వాగతం పలికారు రాయికల్ మండలం లోని వీరపూర్ గ్రామంలో పర్యటించారు జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి బతుకమ్మతో ఘన స్వాగతం పలికారు,మహిళలు గ్రామంలో నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు అధికారులకు పోన్ లో నీటి సమస్యను వివరించారు వెంటనే నీటి సమస్య పరిష్కరింపబడేలా చర్యలు తీసుకుంటనాని తెలిపారు బోర్ నీటిపంపు ఫ్లషింగ్ చేయాలని త్రాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ దేవాలయంలో ప్రహారి గోడ అనుకోని ఉన్న నీటి పైపు లైన్ ఉండడంతో ప్రహారి గోడ కూలిపోవడంతో అధికారులతో మాట్లాడి పైపు లైన్ డైవర్ట్ చేయాలని సూచించారు వీరపూర్ గ్రామంలో ఇరు వైపులా ఇటీవల వరద తీవ్రతకు డ్యామేజ్ అయిన రోడ్లను కల్వర్టులను పరిశీలించి అధికారులతో మాట్లాడి మరమ్మతులు వెంటనే చేయించాలని సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న



కుండ లక్ష్మణ్ బాపూజీకి పూలమాల వేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తొలి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి దాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం కొండ లక్ష్మణ్ బాపూజీ గారి 13వ వర్ధంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించి సంఘ సభ్యులతో కలిసి మౌనం పాటించారు తెలంగాణ ఆశాయ సాధనకు ఎమ్మెల్యే మంత్రిపదవులకు ప్రాధాన్యం లేదని నిరూపించిన మొట్టమొదటి మనిషి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గఅన్నారు. ఆయన స్ఫూర్తి మరిన్ని తరాలకు నిలిచిపోయేలా ట్యాంక్ బండ్ పై భారీ విగ్రహంతో పాటు ఆర్టికల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరు స్ఫూర్తి నిస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధి లో పారిశ్శుద్ధ (సఫాయి)కార్మికులు కీలకం

## జీతాలు లేక అల్లాడుతున్న జీవితాలు.

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 21 మల్లాపూర్ మండలంలో ఏ గ్రామంలో చూసిన పారిశ్శుద్ధ కార్మికుల (సఫాయి వారు) బతుకులు దయనీయంగా మారాయి. రెక్కాడితే గానీ డొక్కా డదు .సఫాయి పని చేయడానికి ఏ వర్గం వారు ముందుకు రారు దళితులు, అణగారిన వర్గాలు తప్ప. ఊళ్ళో చెత్త ఇంటింటికీ తిరిగి తీసి ట్రాక్టర్ల లో తరలించాలి,మురికి కాల్వలు తీయాలి ఎప్పటికప్పుడు రోడ్లు శుభ్రం చేయాలి ,ఎక్కడ వర్షపు నీరు నిలిచిన వాటిని తొలగించాలి. ప్రజలకు దోమల భారీ నుండి రక్షించడానికి మందులు స్ప్రే చేయాలి,ఎక్కడైనా నీళ్ళ పైపులు పలిగితే త్రవ్వాలి, అవి సరి చేసిన తరవాత పూడ్చాలి,విద్యుత్ దీపాలు పెడితే వారి వెంట ఉండాలి ,ఎవరైనా నాయకులు అధికారులు వస్తే కుర్చీలు వేయాలి తీయాలి, ఇన్ని చేసిన ఒక కార్మికుడు సరిగా తిండి తినలేక పోతున్నాడు డ్యూటీలో ఉన్నప్పుడు కొందరైతే సగం చినిగిన బట్టలతో కనిపిస్తున్నారు. మండలం లో కొందరితో మాట్లాడినపుడు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి ఇస్తున్నట్టు సఫాయి వారికి కూడా ప్రతి నెల జీతం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని , ఆ మాట నిలబెట్టుకోవాలన్నారు . ఇప్పటికీ జీతాలివ్వక మూడు నెలలు అవుతుందని పండగొస్తే మరీ ఇబ్బంది అవుతుందని మా పై అధికారులు ,కార్యదర్శులు అప్పుడప్పుడు నయానో , బయా నో ఇస్తే బతుకు బండి నడుస్తుందని ఏదైనా పెళ్ళిళ్ళు,ప్రైవేటు పండగలు జరిగితే వారు వీరు ఇచ్చిన వాటితో వెల్లదీస్తున్నామ న్నారు . ప్రభుత్వ కార్యక్రమాల పేరుతోని సన్మానాలు సత్కారాలు,పురస్కారాలు ప్రశంసా పత్రాలు మాకు కూడు పెట్టవు ఇప్పటి కైన ప్రభుత్వం స్పందించి మాకొచ్చే జీతాలు త్వరితగతిన ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు

# దేశసేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి డా,కొండాలక్ష్మణ్ బాపూజీ!

బిబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ !
కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది.
1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి.
మూడు దశల ఉద్యమాలకు ఊపిరిలూదిన కొండా లక్ష్మణ్ బాపూజీ..!!
విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర..!!
నిజాం నవాబు నిరంకుశ పాలనపై అలుపెరగని పోరాటం.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన డా,కొండ లక్ష్మీన్ బాపూజీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి మాట్లాడుతూ ప్రత్యేక స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో 1915 సెప్టెంబరు 27న జన్మించిన కొండా లక్ష్మణ్ న్యాయవాద విద్యను అభ్యసించారు నాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విముక్తి పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు అని ఈ సందర్భంగా గుర్తుచేశారు..!! ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..!!

# త్వరలో ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు జారీ..



తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం త్వరలో ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు జారీ చేస్తుందని జిల్లా పిఆర్ టి యు తెలంగాణ ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి అన్నారు. తిమ్మాజిపేట మండల పి ఆర్ టి యు తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో మండలం నుంచి పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులను యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. మండలం నుంచి పదోన్నతి పైన వెళ్లిన నందకిశోర్, లక్ష్మి నారాయణ, రాధకృష్ణ, పవన్ లను సన్మానించారు. అలాగే జిల్లా పి ఆర్ టి యు తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి పదోన్నతి పై తిమ్మాజిపేట మండలానికి రావడంతో ఘనంగా సన్మానించారు.

అనంతరం సాయిరెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్ర చరిత్రలోనె గతంలో ఎప్పుడు లేని విదంగా గత సంవత్సర0 బదిలీలు, పదోన్నతి, ఈ సంవత్సర0 కూడ పదోన్నతి ఇప్పించిన సంఘం ఈ ఘనత మనకే దక్కుతుందని అన్నారు. అదేవిదంగా పాఠశాలలు తెరచిన వెంటనే విద్యార్థులకు ఉచిత దుస్తులు, పాఠ్య పుస్తకాలు, ఈ సంవత్సరం నుండి నోట్ పుస్తకాలు ఇవ్వటం జరిగింది. అలాగే పాఠశాలల్లో స్కెవెంజర్ ల నియామకం, స్కూల్ గ్రాంట్ లు విడుదల చేయించటంలో రాష్ట్ర నాయకత్వం ముందుందన్నారు. అతి త్వరలో మిగిలిన పదోన్నతి పోస్ట్ లు కూడ ప్రభుత్వం భర్తీ చేస్తుందని, ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వనుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పి ఆర్ టి యు తెలంగాణ అధ్యక్షులు కొల్లి జైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పానుగంటి శేఖర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరాం గౌడ్ మండల గౌరవ అధ్యక్షులు సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పీ. అశోక్, తాడూర్ మండలం ఉపాధ్యయులు, బిజీనపల్లి మండలం అధ్యక్షులు శివశంకర్,రాజు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పితృదోషాల నివారణకై శనేశ్వరస్వామి విశేషపూజలు

కామారెడ్డి :అమృత్ తెలంగాణ: పితృదోషాల నుంచి విముక్తి కోసం ఆదివారం వెద్దల అమావ్యాస సందర్భంగా కామారెడ్డి లోని శ్రీశనైశ్వరాలయం వద్ద పెద్ద ఎత్తున భక్తులు విశేషపూజలు నిర్వహించారు. శనైశ్వరస్వామికి ఇష్టమైన 19 ప్రదక్షణలు చేసి నువ్వుల తైలంతో అభిషేకం నిర్వహించారు. భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీ తరపున ఉచితంగా నువ్వుల తైలం, పూజ ద్రవ్యాలను అందిస్తున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు లింగాగౌడ్, రవీందర్రెడ్డి, యాద అనిల్ కుమార్ , పాత ధర్మారాజు లు తెలిపారు. అనంతరం పెద్దల కోసం అర్చకులకు సాహిత్య దానం చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలో పితృదేవతలకు బియ్యం కూరగాయలు డబ్బులను గ్రామాలలో గల జంగమాలకు దానం చేశారు.


# సామాజిక న్యాయ పరిరక్షణ కోసం ఉద్యమం నిర్మించాలి


తిమ్మాజిపేట : మనువాద సిద్ధాంతం వలన ఫాస్టెస్ట్ విధానాల వలన దేశంలో బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, రాజ్యాంగం, సామాజిక న్యాయం ప్రమాదంలో ఉన్నాయని వాటిని సమాధి చేయడానికి బిజెపి కుయుక్తులు పన్నుతుందని సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు హెచ్ ఆనంద్ జి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఐ 25వ జాతీయ మహాసభల జయపదాన్ని కాంక్షిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సిపిఐ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ ను హెచ్ ఆనంద్ జి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్, సిపిఐ రాష్ట్ర నాయకులు హెచ్ ఆనంద్ జి మాట్లాడుతూ దేశంలో సాహసవపేత నిర్ణయాన్ని పంజాబ్ రాష్ట్ర ప్రజలు పార్టీ శ్రేణులు తీసుకోవడం గొప్ప స్వగదించిందన్నారు. ఇటీవల వరదలు అకాల వర్షాలు పంటలు నష్ట పోవడం పంజాబ్ లో జరిగిందన్నారు.

పంజాబ్ హర్యానా ఉమ్మడి రాష్ట్రం రాజధాని చండీగఢ్లో ఈ వాతావరణ పరిస్థితుల్లో మహా జాతీయ మహాసభలు నిర్వహించ తలపెట్టడం అక్కడి పార్టీ శ్రేణులు ప్రజలు ముందుకు రావడం గొప్ప స్వాగతం పలకడమన్నారు. పంజాబ్ కు గొప్ప చరిత్ర వుంది. ఒకనాటి ఉద్యమంలో గదర్ ఉద్యమం నాయకులు సోహన్ సింగ్ నాయకత్వం మించిన చరిత్ర పంజాబ్ లో ఉన్నది. అలాగే మిలియన్ బాగ్ చరిత్ర లో ఎంతో మందిని హతమార్చిన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సాహసోపేత ప్రతికరణ ఉద్యమానికి నాయకత్వం వహించిన ఉద్ధం సింగ్ చరిత్ర నాడు జరిగిందా చరిత్ర పంజాబ్ లో ఉన్నది.

# గ్రామాల్లో విడిసి ల పేరుతో పెత్తనం సాగిస్తున్న పెత్తందార్లు

**మొగిలిపేట లో లెటర్ల రూపంలో బయటపడ్డ విడిసి మెంబర్ల అంతర్గత పోరు.**
**ప్రభుత్వ లైసెన్స్ మద్యం షాపులుండగా బెల్ట్ షాప్ లకు టెండర్లు నిర్వహిస్తున్న విడిసి లు.**
**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ .**


16-8 2025
విషయం-
(1) 934-7019744 P. SAIRAM
2 9573537464
3 9948111044
4 9866111832
5 9010140270
6 9063930100
7 9949135843
8 9949756681
9 9951769839
10 9951228512
P.T.O


11 9866225191
12 8341855439
ఇట్లు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 21, మల్లాపూర్ మండలం లోని విడిసి ల పేరుతో కొంతమంది పెత్తందార్లు ఆగడాల గురించి , ఇదే నెల 16 వ తేదీ రోజున అమృత్ తెలంగాణ ప్రచురించింది . ఏమాత్రం తేడాలేకుండా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం లోని వీడీసీ లో ఉన్న కొన్ని సంఘాల పెద్దమనుషులు కొంతమంది పెద్దమనుషులపై అసంతృప్తి తో తమ సంతకాలతో కూడిన ఒక ఉత్తరాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా గ్రామ గ్రూపుల్లోని విడుదల చేశారు . ఆ ఉత్తరంలో వంగ శ్రీనివాస్ , దరిపెల్లి పెద్ద అశోక్ , పేర్లను ప్రస్తావిస్తూ నాటి నుండి లేనిది ఇప్పుడు కొత్త కొత్త నియమాలు పెట్టి విడిసి సభ్యులమైన మాకు తెలియకుండా మీ ఇష్టం వచ్చినట్టు డబ్బులు ఇవ్వడం ఏమిటని మేము ఇటువంటి చర్యలు పూర్తిగా వ్యతి రేకిస్తున్నామని లెటర్ ద్వారా తమ తమ కుల సంఘాల కు తెలిజేశారు. అంతే కాకుండా వారి వ్యవహార తీరును వ్యతిరేకించి కొందరు బహుజన సంఘాలకు చెందిన పెద్దమనుషులు ఈ లెటర్లో సంతకాలుచేసిన వారంతా గ్రామ అభివృద్ధి కమిటీలో ఒకటిగా ఉంటామని చెప్పడం గ్రామం లో చర్చకు దారి తీసింది.అన్ని సంఘాలతో పాటు మేము కూడా ప్రతి దానికి డబ్బులిస్తున్నాం ,మాకుల సంఘం పెద్దమనిషి కి ఎందుకు చెప్పరని పెత్తనం చెలాయించే వారిపైన గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

2023 లో ప్రజా ప్రభుత్వం గా ఏర్పడిన ప్రభుత్వం కొద్ది రోజుల్లో గ్రామాల్లో బెల్ట్ షాపులన్నీ రద్దు చేస్తామని చెప్పారు అవి రద్దు కాకపోగా మరింత పెరిగిపోయాయని ,అభివృద్ధి చేస్తాం అనే నెపంతో విడిసి లే గ్రామాల్లో బెల్ట్ షాప్ లకు టెండర్లు నిర్వహిస్తున్నారు .తద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.ఏదైనా జరగకూ డనిది ,జరిగి ప్రాణ నష్టం ఏర్పడితే దానికి గ్రామాల్లో విడిసి లు భరిస్తాయ? లేక ప్రభుత్వమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు కొన్ని గ్రామాల్లో ఐతే ప్రభుత్వం విధించిన పన్నులు కడుతూ అమ్ముకుంటున్న కూల్ డ్రింక్స్ పైన కూడా టెండర్లు నిర్వహిస్తున్నారని దుకాణ దారులు వాపోతున్నారు వీటి మీద దృష్టి పెట్టాలని ప్రజాప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు

# సభ్యులకు సంఘం అండదండగా ఉంటుంది





అశ్వారావుపేట అమృత్ తెలంగాణ: సభ్యులకు సంఘం అన్ని వేళలా అండదండగా ఉంటుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు సంఘం సభ్యులకు భరోసా ఇచ్చారు. గత నెల 20 తేదీన అనారోగ్యంతో మృతిచెందిన టీఎస్ యూటీఎఫ్ సభ్యుడు, రెడ్డిగూడెం ఉపాధ్యాయుడు దారబోయిన ప్రసాద్ కుటుంబానికి టీఎస్ యూటీఎఫ్ ఫేమిలీ వెల్ఫేర్ ఫండ్ విభాగంలో సభ్యుడికి చెల్లించే రూ.6 లక్షల చెక్ పంపిణీ కార్యక్రమం సంఘం మండల అధ్యక్షులు కాపుల హరినాథ్ అద్యక్షతన స్థానికి బాలికోన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజు మాట్లాడుతూ.. అకాల మరణం చెందిన టీఎస్ యూటీఎఫ్ ఎఫ్ డబ్ల్యు ఎఫ్ సభ్యులందరికీ యూనియన్ నుంచి ఆర్థిక భరోసా తో పాటు వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇతర ప్రయోజనాలను ఇప్పించడం లో సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు,ఎఫ్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర సభ్యులు ఎన్.కృష్ణ, జిల్లా కన్వీనర్ దాసు,తావుర్యా,బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు,జెడ్పీ హెచ్ ఎస్ నారాయణపురం ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి రావెళ్ళ రమేష్,ఎం. క్రిష్ణా రావు,రాజేశ్వరరావు, మండల బాద్యులు ఎం.వెంకటేశ్వర్లు,టి.వెంకటేశ్వరావు,కట్టా మధు,సరియం జ్యోతి,యూనియన్ సభ్యులు హాజరు అయినారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి




అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అశ్వారావుపేట లో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దగల కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి ఆ తర్వాత పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్ మీదుగా శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా జరిగిన సభలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. లంబాడీలను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జాబితా నుంచి తొలగించే దాకా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# వ్వాట్ డేనియల్ లవర్ ఇంతందంగానా?



2021లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్లాక్ బస్టర్ హిట్ 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లో అడుగుపెట్టింది సంయుక్త మీనన్. ఇందులో ఆమె రానా దగ్గుబాటి సరసన కథానాయికగా నటించింది. అందానికి అందం నటప్రతిభ ఉన్న నాయికగా పేరు తెచ్చుకుంది. డేనియల్ (రానా) వైఫ్ పాత్రలో డైనమిక్ నటనకు ప్రశంసలు అందుకుంది. 2022లో పృథ్వీరాజ్ 'కడువ'తో బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు ధనుష్ ద్విభాషా చిత్రం వాతి .. కళ్యాణ్ రామ్ పాన్ ఇండియా మూవీ 'బింబిసార'.. కన్నడలో గాలిపాట 2 చిత్రాల్లో నటిస్తోంది. కెరీర్ పరంగా క్షణం తీరిక లేనంత బిజీ అయిపోయింది సంయుక్త.2016లో పాప్ కార్న్ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన సంయుక్త సూపర్ హిట్ చిత్రం 'తీవండి'లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2021లో వెల్లం-ఆనుమ్ పెన్నుమ్ చిత్రాలతో నెమ్మదిగా నిలదొక్కుకుంది. సంయుక్త కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ ఉత్తమ నటి అవార్డును అందుకుంది. భీమ్లా నాయక్ - కడువ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు తనని గోల్డెన్ లెగ్ గా మార్చాయనడంలో సందేహం లేదు. సంయుక్తకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఇక ఇదే అదనుగా ఈ బ్యూటీ కూడా సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లతో అదరగొడుతోంది.

# కేతిక రాంగ్ టైమ్ లో అడుగుపెట్టిందా?

కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. పూరీ జగన్నాథ్ కొడుకు పూరీ ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కేతిక శర్మ ఆ సినిమా డిజాస్టర్ గా నిలవడంతో పెద్దగా హైప్ తెచ్చుకోలేకపోయింది. కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. ఇవన్నీ చూస్తుంటే కేతిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టైమ్ కరెక్ట్ కాదనిపిస్తోంది. నాలుగేళ్లగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఒక్కటి కూడా సక్సెస్ ఇవ్వకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆఖరికి కేతిక రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాలో చేసిన ఐటెమ్ సాంగ్ కూడా ఆమెకు కోరుకున్న సక్సెస్ ను ఇచ్చి, తన కెరీర్ కు బ్రేక్ ఇవ్వలేకపోయింది. రొమాంటిక్ సినిమా తర్వాత కేతిక, నాగశౌర్యతో కలిసి చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్ తో కలిసి చేసిన రంగ రంగ వైభవంగా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో తన ఆశలన్నీ ఆమె కెరీర్లోనే నటించిన బిగ్గెస్ట్



ప్రాజెక్ట్ అయిన బ్రో సినిమాపై పెట్టుకుంటే ఆ సినిమా కూడా తన ఆశలపై నీళ్లు చల్లుతూ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైంది. బ్రో సినిమా తర్వాత టాలీవుడ్ దర్శకనిర్మాతలు కేతికను పట్టించుకోవడం మానేశారు. హీరోయిన్ గా పాత్రలు తగ్గిపోవడంతో కేతిక రాబిన్‌హుడ్ లో ఐటెమ్ సాంగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సాంగ్ చేసింది. ఆ సాంగ్ లోని కేతిక బోల్డ్ మూవ్స్ సోషల్ మీడియాలో కాంట్రవర్సీ అయినప్పటికీ, ఆ సెన్సేషనల్ సాంగ్ కూడా అమ్మడి కెరీర్ కు ఏ మాత్రం ఉపయోగపడలేకపోయింది.

# ఇస్మార్ట్ బ్యూటీ సినిమా కష్టాలు..!

నన్ను దోచుకుందువటే సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. హీరోయిన్ గా మొదటి సినిమాతోనే మంచి మార్కులు దక్కించుకుంది. సుధీర్ బాబు కు జోడీగా ఆ సినిమా లో నటించిన నభా నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడం తో పాటు పెద్దల యొక్క చూపు పడేలా చేసింది. ఆ సినిమా తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చాయి. అనూహ్యంగా నభా నటేష్ యొక్క ప్రతిభ గుర్తించిన డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ ఏకంగా ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ ఇచ్చాడు. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడం మాత్రమే కాకుండా ఇస్మార్ట్ పోరీగా నభా నటించిన తీరు అందరిని ఆకట్టుకుంది. హీరోయిన్ గా ఆ సినిమా తో కమర్షియల్ హీరోయిన్ గా ఈ అమ్మడు నిలదొక్కు కోవడం ఖాయం అనుకుంటూ ఉండగా అనూహ్యంగా ఈ అమ్మడి కెరీర్ కు కరోనా కష్టం వచ్చి పడింది. వరుసగా సినిమాల్లో ఆఫర్లు వస్తాయని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా కరోనా వల్ల మొత్తం సీన్ రివర్స్ అయ్యింది. కాస్త గ్యాప్ రావడంతో ఈ అమ్మడిని జనాలు మాత్రమే కాకుండా సినీ వర్గాల వారు కూడా పక్కన పెట్టేసినట్లుగా ఉన్నారు. అందుకే ఈమధ్య కాలంలో ఈ అమ్మడు కనీసం ఒక్కటి రెండు చిన్నా చితకా ఆఫర్లను కూడా దక్కించుకోలేక పోతుంది అల్లుడు అదుర్స్ మరియు మాస్ట్రో సినిమాల్లో నటించిన ఈ అమ్మడు కమర్షియల్ గా మళ్లీ బ్రేక్ ను దక్కించుకోలేక పోయింది



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఈ లుక్ కోసం 10ఏళ్లు శ్రమించిన సింగర్



ఇటీవలి కాలంలో గాయనీగాయకులు కూడా ఫిట్ నెస్ ఫ్రీక్ లు గా మారుతున్నారు. అందాల కథానాయికలకు ధీటుగా తమదైన గ్లామర్ తో ఓలలాడిస్తున్నారు. హీరోయిన్లతో పోలిస్తే టూ హాట్ గా కనిపించే గాయనీమణులకు కొదవేమీ లేదు. ఇక పాప్ గాయనిగా పాపులరైన నేహాభాసిన్ పరిచయం అవసరం లేదు. జగ్ ఘూమేయా (సుల్తాన్) .. ధుంకీ (మేరే బ్రదర్ కి దుల్హాన్).. పర్వా వంటి చార్ట్ బస్టర్ సాంగ్స్ పాడిన గాయనిగా తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. బ్యాండ్ మేనేజ్ మెంట్ సమయంలో తన ఫ్యాటీ స్టమక్ ని చూస్తూ చాలా సిగ్గుపడేదానిని అని నేహా ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకుంది. అందాన్ని కాపాడుకునేందుకు గాయణీమనులు కూడా చాలా చేయాలి. నిరంతరం జిమ్ యోగా అంటూ పెద్ద షెడ్యూల్ ని క్రమం తప్పకుండా పాటించాలి. అప్పుడు మాత్రమే టోన్డ్ ఫిజిక్ ని మెయింటెయిన్ చేయగలరు. చాలా ఏళ్లుగా శ్రమించి నేహాభాసిన్ తన రూపాన్ని ఇప్పటికి మార్చుకోగలిగింది. మునుపటిలా బాన పొట్టతో కనిపించడం లేదు. పూర్తిగా టోన్డ్ ఫ్లాట్ స్టమక్ తో కనిపిస్తోంది. ఫిట్ బాడీతో గుబులు పుట్టిస్తోంది. ఇక తాజా ఇంటర్వ్యూలో నేహా కొన్ని సంచలన విషయాలను వెల్లడించింది. సరైన ఆకృతిలో నా పొట్ట లేనందున నేను అంతర్జాతీయ పాప్ స్టార్ ని కాలేనని అనుకునేదానిని అంటూ తన నిరాశ గురించి వెల్లడించింది. ఒకప్పుడు నేహా భాసిన్ పొట్టను చూసి వెక్కిరించేవారట. ఆమె కెరీర్ ప్రారంభ దశలో వెక్కిరింతలు.. అనుచిత వ్యాఖ్యల కారణంగా తాను చాలా మారానని తెలిపింది. బొద్దుతనం వల్ల అనారోగ్యం కూడా వెంటాడేదని వెల్లడించింది. ఇప్పుడు అద్భుతమైన రూపంతో ఆరోగ్యంగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. అంతేకాదు తన శరీరాన్ని ఇలా మార్చుకోవడానికి లేదా మలుచుకోవడానికి ఏకంగా ఆమెకు ఒక దశాబ్దం పట్టిందట. నేను 2002లో %ఎ×వాా%తో నా కెరీర్ ని ప్రారంభించినప్పుడు ముఖ్యంగా మేనేజ్ మెంట్ లో చాలా బాడీ షేమింగ్ ఎదుర్కొన్నాను. ఆ తరువాత నేను 10 సంవత్సరాలు నా బరువు సమస్యల వల్ల చాలా అనారోగ్యం ఎదుర్కొన్నాను. నా శరీరాన్ని రూపాన్ని అంగీకరించేందుకు నిరంతరం పోరాడాను. నా మనసులో ఇవన్నీ పాతుకుపోయాయి" అని నేహా భాసిన్ చెప్పారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com